విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 26 మే 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## ప్రతికూల పరిస్థితులతో చార్‌ధామ్
# యాత్రికుల ఇబ్బందులు



15 రోజుల్లో 50 మందికి పైగా మృతి

డెహ్రాడున్ **మన వార్త** : ఉత్తరాఖండ్‌లో ఈ నెల 10న ప్రారంభమైన చార్‌ధామ్ యాత్రకు యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నారు. అయితే, అక్కడి ప్రతికూల పరిస్థితులను తట్టుకోలేక గత 15 రోజుల వ్యవధిలో 52 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని గర్వాల్ కమిషనర్ వినరుశంకర్ పాండే శుక్రవారం తెలిపారు. వీరిలో ఎక్కువమంది 60 ఏళ్లకు పైబడినవారేనని చెప్పారు. ఎక్కువ మంది గుండెపోటు కారణంగా చనిపోయినట్లు ఆయన తెలిపారు. గంగోత్రిలో ముగ్గురు, యమునోత్రిలో 12 మంది, బద్రీనాథ్‌లో 14 మంది, కేదార్‌నాథ్‌లో 23 మంది మరణించినట్లు పేర్కొన్నారు. 50 ఏళ్లకు పైబడి చార్‌ధామ్ యాత్రికులకు వెళ్లేవారు తప్పనిసరిగా వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. మార్గమధ్యంలోనూ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నామని, ఫిట్‌నెస్ సరిపోకపోతే ప్రయాణించవద్దని చెబుతున్నామని అన్నారు. అప్పటికీ యాత్రను కొనసాగించాలని భావిస్తే.. వారితో లేఖ రాయించుకొని ప్రయాణానికి అనుమతిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు 9,67,302 మంది యాత్రికులు చార్‌ధామ్‌ను సందర్శించినట్లు తెలిపారు. ఈ యాత్ర యమునోత్రి నుంచి మొదలై గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగుతూ బద్రీనాథ్ వద్ద ముగుస్తుంది.

# పార్లమెంట్ ఎన్నికల్లో
## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు



**మన వార్త** రెండు కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు 58 లోక్ సభ స్థానాలకు ఇవాళ పోలింగ్ జరుగుతోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖడ్, ఆయన సతీమణి సుదేశ్, హర్యానా సిఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, లోక్ సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, మాజీ సిఇసి సుశీల్ చంద్ర, తదితరలు తమ ఓటు హక్కును వినియోగించుకన్నారు.

# ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు

- ఫోన్ కాల్స్ అంటేనే హడలిపోతున్న పట్టభద్రులు
- ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం
- పార్టీల్లోని రాష్ట్ర స్థాయి నేతలంతా ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనలు
- నేరుగా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్న అభ్యర్థులు
- 1 కాదు 2 కాదు దాదాపు 10 నుంచి 12 ఫోన్ కాల్స్




హైదరాబాద్ **మన వార్త** రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగుతున్న ఆ మూడు ఉమ్మడి జిల్లాల్లో ఫోన్ కాల్స్ అంటేనే ఓటర్లు హడలిపోతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు చేస్తున్న ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. వినూత్న రీతిలో అభ్యర్థులు నేరుగా ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు. ఫోన్ మోగిందంటే చాలు, భయపడే పరిస్థితి ఏర్పడింది. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరుకుంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అన్ని పార్టీల్లోని రాష్ట్ర స్థాయి నేతలంతా ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అభ్యర్థుల ప్రచార శైలితో పట్టభద్రులు హడలిపోతున్నారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, ఈసారి ఎలాగైనా పాగా వేయాలని కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తోంది. ఈ ఎన్నికల్లోనూ బలమైన ఓట్లు సాధించాలని బిజెపి భావిస్తోంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో 4.61 లక్షల మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. అభ్యర్థులు.. వీరి ఫోన్ నంబర్లను సేకరించి పట్టభద్రులకు కాల్స్ చేస్తున్నారు అభ్యర్థులు. ప్రచార గడువు చివరి దశకు చేరుకోవడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఓటర్లను చేరుకునేలా వివిధ పార్టీల అభ్యర్థులు ప్లాన్ చేస్తున్నారు. నేరుగా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్నారు. అభ్యర్థులు రోజులో ఒకటి కాదు రెండు కాదు దాదాపు పది నుంచి 12 ఫోన్ కాల్స్ వస్తుండటంతో ఫోన్ మోగిందంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. హలో.. నేను మీ పట్టభద్రుల ఉప ఎన్నిక అభ్యర్థిని.. అంటూ ఎన్నికల ప్రచారంతో ఫోన్స్ లో పట్టభద్రులను ఊదరగొడుతున్నారు. సాధారణ ప్రచారంలో భాగంగా అభ్యర్థులు పట్టభద్రులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. బయట హంగామా ప్రచారాలు లేకున్నా సెల్‌ఫోన్లతో అభ్యర్థులు హోరెత్తిస్తున్నారు.

## ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు



హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. ఎండలు దంచికొడుతున్నాయి. మళ్లీ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో రాబోయే ఐదురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24గంటల్లో వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది. పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిశాయి. ఇక నైరుతి రుతుపవనాలు నైరుతి బంగాళాఖాతంలో మరికొన్ని ప్రాంతాలు, ఆగ్నేయ బంగాళాఖాతంలో మిగతా ప్రాంతాలకు విస్తరించాయని అమరావతి వాతావరణ విభాగం పేర్కొంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపిస్తున్నారు



హైదరాబాద్ మన వార్త : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విరుచుకుపడ్డారు. రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నేతలు కుమ్మక్కయారని అన్నారు. వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని అన్నారు. రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కయ్యారని బండి సంజయ్ అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తనకు నమ్మకం ఉందని.. కానీ ఆయన కత్తి తీయడం లేదన్నారు. రైస్ మిల్లర్ల నుంచి ఏ నాయకుడికి ఎంత ముట్టిందో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ శాఖలో జరిగిన అక్రమాలు, అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. పౌరసరఫరాల శాఖ నష్టాల్లో ఎందుకు ఉందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు బీజేపీ చేయదని బండి సంజయ్ తెలిపారు. ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశాన్ని కాంగ్రెస్ నేతలు ఇంకొకరికి ఇవ్వరని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదని విమర్శించారు.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల వేయాలి



– మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ **మన వార్త** : వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హెూటల్ టూరిజం ప్లాజా సోమాజిగూడలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో "ఎనర్జీ ట్రాన్స్మిషన్ ఇన్ ఇండియా ఫోకస్ ఆన్ తెలంగాణ" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ మంచి ఫలితాలు ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్క్ షాప్ మంచి ఫలితాలు ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. మేధావులు పర్యావరణవేత్తలు కలిసి వాతావరణ పరిరక్షణ క్లీన్ ఎనర్జీ కోసం డాక్యుమెంట్ రూపంలో తమకు ఇస్తే ప్రభుత్వం ద్వారా కచ్చితంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. వాతావరణంలో చాలా మార్పులు జరిగాయి...కొన్ని సార్లు అంచనాలకు అందకుండా మార్పులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. పంటల మార్పిడి కూడా జరిగిందని, భూమిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ కోసం తన వంతు కృషి చేస్తానని వాటర్ బాడీస్‌ను రక్షిస్తాం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం..



**మల్కాజ్గిరి జిల్లా మే 26 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్లోని 135 డివిజన్ వెంకటాపురంలో గోకుల్ నగర్ లో నివసిస్తున్న ప్రవీణ్ గౌడ్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ప్రవీణ్ గౌడ్ ఇంటిని సందర్శించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రకాష్ గౌడ్ విజయశంకర్ రాజు జనార్ధన్ తో కలిసి పనిమర్శించారు.

# దుబాయ్ పర్యటన ముగించుకొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, మే 25 (మన వార్త ప్రతినిధి నందు):**
వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు గల్ఫ్ పర్యటన గురించి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నీ అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి తెలిపారు త్వరలోనే గల్ఫ్ కార్మికులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

# కాసీపేట 2 గని కార్మికుల సమస్యలు పరిష్కరించండి




**-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**
**-అధికారులు హామీతో ఆందోళన విరమణ**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 25 (మన వార్త):-**
సింగరేణి ఏరియాలోని కాసీపేట - 2 గని కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గని మేనేజర్ కార్యాలయం ఎదుట విధులు బహిష్కరించి, ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల నిరసన నేపథ్యంలో యూనియన్ నాయకులతో కాసీపేట గ్రూప్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ లు చర్చలు జరిపి, కార్మికుల సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, అధికారులు హామీ ఇచ్చిన మేరకు సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో జరిగే ఉద్యమాలకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గనిలో వెంటనే మ్యాన్ రైడింగ్ ప్రారంభించి, కార్మికులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు. గనిలో కాలం చెల్లిన ఎస్డిఎల్ యంత్రాలతో గనికి ఉత్పత్తి రావడంలేదని, అదేవిధంగా ఎస్డిఎల్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యం సైతం క్షీణిస్తుందని, వెంటనే దానికి నూతన ఎస్డిఎల్ యంత్రాలను తీసుకురావాలన్నారు. మైనింగ్ స్టాఫ్ కొరత తో సైతం ఉత్పత్తికి ఆటంకం కలుగుతుందని, సరిపడా మైనింగ్ సర్దార్ లను నియమించుకోవాలన్నారు. పనిలో ఉత్తరం వైపు వెంటిలేషన్ మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. కార్మిక ఉపయోగపడాల్సినటువంటి బాత్రూంలు శుభ్రంగా లేక దుర్వాసన రావడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే పెర్మనెంట్ స్కావెంజర్ ని నియమించాలన్నారు. మహిళా ఉద్యోగినీలకు టాయిలెట్లు నిర్మించాలని, కార్మికుల ద్విచక్ర వాహనాలు నిలుపుటకు అందుబాటులో, సరిపోయే బైక్ షెడ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికులు తమ సామాగ్రి భద్రపరచుకోవడానికి అన్ని వసతులతో కూడిన రెస్ట్ హాల్ నిర్మించాలన్నారు. ఈ అండ్ ఎం విభాగంలో పనిచేస్తున్న టెండాల్ కార్మికులకు ఎస్కార్ట్ వాహనాన్ని ఉపయోగించే సమయంలో ఉపయోగించే పది టన్నులు, ఐదు టన్నుల నైలాన్ స్వింగులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ నుండి బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేసే టబ్ లకు రక్షణ కు ఉపయోగించే డి లింక్ లు, హుక్ లు, వీల్ లు, పెడస్టల్ లు, 20ఐ75 నోట్ బోల్టులు అందుబాటులో ఉంచాలన్నారు. గనిలో ఫ్యాన్ ఆపరేటర్లకు గది నిర్మించాలని, గని చూట్టు ప్రహరీ గోడ నిర్మించాలని, మెయిన్ రోడ్ నుండి గని వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు సిఎంపిఎఫ్ చిట్టీ లు సైతం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు ఎండి అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి, రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల వెంకటేష్, గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, నాయకులు బొద్దుల వెంకటేష్, చంద్రయ్య, నీలయ్య, సురమల్ల వినయ్ కుమార్, గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వీసీలుగా బీసీలకు అవకాశం ఇవ్వండి



**మంచిర్యాల జిల్లా , మే 25 (మన వార్త):-**
వీసీలుగా బీసీలకు అవకాశం ఇవ్వాలని జాతీయ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్న యూనివర్సిటీ ఉపకులపతుల పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్య ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 10 ప్రధాన యూనివర్సిటీలో ఈ నెలాఖరకు ఖాళీ అవుతున్న ఉపకులపతుల పోస్టుల్లో కనీసం 5 పోస్టులు బీసీలకు కేటాయించాలని, నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉపకులపతుల పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా సెర్చ్ కమిటీ పేర్లు సూచించినప్పటికీ అర్హతలు ఉన్న వారిని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ అబ్దుల్లా పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జల వెంకన్న, శ్రీపతి రాములు, మామిడి శెట్టి వెంకటేష్, కొంతం రాజు, చంద్రగిరి చంద్రమౌళి, సతీష్, రాజేశం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనుల పై కూలీలకు అవగహన..



**వేములవాడ, మే 25 (మన వార్త ప్రతినిధి నందు):**
కోనరావుపేట మండల కేంద్రంలోని వట్టిమల్ల గ్రామంలో శనివారం దాదాపు 300 మంది ఉపాధి హామీ కూలీలకు వట్టిమల్ల గ్రామానికీ చెందిన దాదె జలపతి చల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఇటీవల వెంకట్రావుపేట గ్రామంలో మట్టిపెళ్లలు కూలి ఒక మహిళ మృతి చెందగా ఆరుగురికి తీవ్ర గాయాలపాలయ్యిన ఘటన మరోసారి పునరావృతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి కూలీలకు, పనుల మీద అవగహన కలిపించడమే కాకుండా, తమ స్వంత డబ్బులతో కూలీలకు చల్ల ప్యాకెట్లు సైతం పంపిణీ చేస్తూ,పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు వట్టిమల్ల గ్రామానికి చెందిన దాదే జలపతి, జెట్టి హనుమద్లు. కార్యక్రమంలో దాదె జలపతి మాట్లాడుతూ ఇటీవల వెంకటరావుపేటలో విషాదకరణ సంఘటన మరే కూలీకి జరగకూడదు , ఏ కుటుంబం రొడ్డుపాలు కావద్దనే ఆలోచనతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది అని అన్నారు. ఇక ముందు కూడ వివిధ గ్రామాలు తిరుగుతూ ఉపాధి హామీ కూలీలకు సహాయ సహకరులు అధిస్తమని ,అందరికీ అవగహన కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జెట్టి హనుమద్లు,గండి నరేష్, వట్టిమల్ల ఫీల్డ్ అసిస్టెంట్ సరిత,కార్యదర్శి జ్యోతి ,కూలీలు పాల్గొన్నారు.

# అప్పులు తీర్చలేక మానసికంగా కృంగిపోయి ఉరి వేసుకొని ఆత్మహత్య...



**మల్కాజిగిరి జిల్లా మే 25 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
అల్వాల్ సర్కిల్లోని రాజీవ్ గాంధీ నగర్ లోఅబ్దుల్ వహీద్ 25 సంవత్సరాలు ఒక ప్రైవేట్ కంపెనీలో ల్యాండ్ సర్వేర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రోజున మరణించాడు రాత్రి భోజనం చేసి 2:30 గంటల వరకు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి తన పడకగదిలో పడుకున్నాడు శనివారం ఉదయం 8 గంటల సమయంలో తన తండ్రి అతన్ని లేపడానికి పిలిచినప్పుడు ఆరెంజ్ కలర్ నైలాన్ వాయర్తో ఉన్న అప్పెర్ రూఫ్ లోని ఇనుపరాడుకు ఉరి వేసుకొని చనిపోయాడు. బెట్టింగ్లు చేసి ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందాడని అప్పులు తీర్చలేక మానసికంగా కృంగిపోయి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్ ను గుర్తించారు. మహమ్మద్ అబ్దుల్ %ం/శీ% మహమ్మద్ అబ్దుల్ రహఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి...



**కరీంనగర్, మే25(మనవార్త ప్రతినిధి )**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా పి డి ఎస్ యూ కమిటీ సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అధ్యక్షతన ఈ సమావేశానికి రాష్ట్ర బాధ్యులుగా పిడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ సమాజ మార్పుకు కీలకమైన సాధనం విద్య అన్నారు.అందరికీ సమాన విద్యను అందించడం, తద్వారా జ్ఞానాన్ని పరిమళింపజేసి సమాజ పురోగమనానికి దారులు వేయడం ప్రభుత్వాల బాధ్యత. కానీ పాలకులు ఆ బాధ్యతను బాహాటంగా విస్మరిస్తున్నారు. విద్యను మార్కెట్లో సరుకుగా మార్చి వేశారు. పేదలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్ష లాగా చేశారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాల్సిన సామాజిక బాధ్యత నుండి వైదొలుగుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన విద్యను వ్యాపార స్థాయికి దిగజార్చారు.గత పదేళ్ల కేసీఆర్ పాలనలో సుమారు 26 వేల 62 ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, అధికారుల పర్యవేక్షణలేమి కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నది. రాష్ట్రంలో దాదాపు 24 వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 33 జిల్లాలలో 26 జిల్లాలకు జిల్లా విద్యా శాఖ అధికారులు (డి.ఇ.వో.లు) లేరు. 607 మండలాలలో 590 మండలాలకు ఎం.ఇ.వో.లు లేరు. రాష్ట్రంలోని 90 శాతం ప్రాథమిక పాఠశాలలలో ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. రాష్ట్రంలోని 504 జూనియర్ కాలేజీలలో సుమారు 5 వేల పోస్టులు, డిగ్రీ కాలేజీలలో 2,650 పోస్టులు, యూనివర్సిటీలలో 1,868 పోస్టులు ఖాళీగా ఉన్నవి. ఉస్మానియా యూనివర్సిటీలో 1,268 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా 848 ఖాళీగా ఉన్నాయి. కాకతీయ యూనివర్సిటీలో 403 ప్రొఫెసర్ పోస్టులు ఉంటే 295 ఖాళీగా ఉన్నాయి. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తోడ్పాటును అందించే స్కాలర్షిప్, ఫీజురియాంబర్స్మెంట్ ఐదు వేల కోట్ల రూపాయలకు పైగా పెండింగ్లలో ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చి ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు మేలు చేకూర్చే పనులను చేపట్టింది. నేటికీ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. ప్రభుత్వ విద్యా సంస్థల మూలిక సదుపాయాలు కల్పించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి.డి డి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ములకాల మారుతి లోకిని రమేష్ సన్నీ రాజశేఖర్ పవన్ తేజ విష్ణువర్ధన్ బన్నీ గణేష్ రవి కిరణ్ సతీష్ ప్రశాంత్ రాజేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా చేరువు మట్టిని తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని

# పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి కమిషనర్ కు ఫిర్యాదు

- నాయకులు,గ్రామస్థులు ఫిర్యాదు.
- తూతూ మంత్రంగా విచారణ చేపట్టిన ఎంపీడీఓ.
- షాజన్ నిటీసులతో సరి.
- అక్రమార్కులకు పై చర్యలేవి.




**జమ్మికుంట, మే 25( మన వార్త ప్రతినిధి):**
ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువులో నుంచి తీసిన మట్టిని రైతుల పొలాలకు తరలింపు పేరుతో రైతులకు చెందాల్సిన మట్టిని ఇటుక బట్టీలకు తరలించారు. జమ్మికుంట మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలోని గ్రామ చెరువు నుండి ఉపాధి హామీ కూలీలు తీసిన మట్టిని ఎంపిటిసి, తాజా మాజీ గ్రామ సర్పంచ్ వార్డు నెంబర్ కలసి ఇటుక బట్టీల వ్యాపారస్తులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మాజి ఉప సర్పంచి,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులుబండారి కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దొంతరవేని రమేష్ బీజేపి గ్రామ అధ్యక్షులు, పోల్సాని సంపత్ రావు బిజేపి నాయకులు, గాండ్ల శ్రీను బీజేపి నాయకులు,బొజ్జం రవీందర్ రెడ్డి టీ ఆర్ ఎస్ నాయకులు, పర్లపల్లి నాగరాజు కాంగ్రెసు సీనియర్ నాయకులు, కాశవెని శ్రీను రైతు తదితరులు వున్నారు.వారంరోజుల క్రితం ఎంపీడీవో భీమేష్ కు ఫిర్యాదు చేయగా ఎంపీడీవో చెరువును, ఇటుక బట్టీలను పరిశీలించి విచారణ చేపట్టారు. చెరువు మట్టిని ఇటుక బట్టిల వ్యాపారస్తులకు అమ్మినట్లు నిర్ధారణ అయింది. ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ, గ్రామ కార్యదర్శి శివరంజని లకు శకాజ్ నోటీసు ఇచ్చారు. వారం గడుస్తున్నా అక్రమంగా చెరువు మట్టిని ఇటుక బట్టిలకు తరలించిన వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బండారి కుమార్, దోతరవెన రమేష్ శనివారం పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నారు అని తెలిపారు. ఇందులో భాగంగా చెరువులలో నుంచి తీసిన మట్టిని రైతులు తమ పట్టా పాస్ పుస్తకం పత్రాలను ఫీల్డ్ అసిస్టెంట్ కు, గ్రామ కార్యదర్శి కి అందించిన తర్వాతనే మట్టిని ట్రాక్టర్ల ద్వారా రైతు పొలాలకు తరలిస్తారు. కానీ రైతులకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండానే ఎంపీటీసీ ,గ్రామ సర్పంచ్ ,వార్డ్ మెంబర్ ఏకమై చెరువులో నుండి తీసిన రైతులకు చెందాల్సిన మట్టిని ఇటుక బట్టీల వ్యాపారస్తులకు విక్రయిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా గ్రామ చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలించినట్లు చెప్పారు.చెరువు మట్టిని రైతుల పొలాలకు తరలించాలని నిబంధనలు వున్నా ప్రజా ప్రతినిధులు నిబంధనలను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా మట్టిని దందా నడిపిస్తూ లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని అన్నారు.వీరికి ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ కార్యదర్శి సహకారాల అందించినట్లు ఆరోపించారు. ఊరి చెరువు మట్టిని విక్రయించినందుకుగాను ట్రాక్టర్ యజమానులను, వీరికి సహకరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోని ఇలాంటి సంఘటనను పునరాలతో కాకుండా చూడాలని కోరారు.

# వాడ బలిజ సేవా సంఘం

## 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల జిల్లా, మే 25 (మన వార్త ప్రతినిధి):–**



మంచిర్యాల జిల్లా వాడ బలిజ సేవా సంఘం 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అండర్ బ్రిడ్జి వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బోడెంకి మహేష్ అధ్యక్షతన జిల్లా గౌరవ అధ్యక్షులు ఎర్రోళ్ల మల్లయ్య వాడ బలిజ సేవా సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బోడెంకి మహేష్ మాట్లాడుతూ, వాడ బలిజలు పడవలు, ఓడలు నడుపుతూ, చేపలు పడుతూ సాంప్రదాయం మత్స్యకార వృత్తిలో ఉన్నప్పటికీ నదీతీర ప్రాంతాల్లో ఉ ఒడడం వల్ల నేటికీ విద్య వైద్యం సామాజిక ఆర్థిక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. 2001 సంవత్సరంలో సంఘం ఏర్పాటు చేసి వాడ బలిజ సమస్యల పై పనిచేశామని వాడ బలిజలు కుల ధ్రువీకరణ పత్రాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే రెవెన్యూ అధికారులు వాడబలిజలకు కుల ధ్రువీకరణ పత్రాలు కొన్ని చోట్ల ఇవ్వడం లేదని అన్నారు. సాంప్రదాయం మత్స్యకారులలో వాడబలిజ సామాజిక ఆర్థిక రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, డబుల్ బెడ్ రూమ్, ఆర్థిక రంగంలో బీసీ బందులో ప్రత్యేక చొరవ చూపి అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గగ్గురి సత్తయ్య నాయకులు మాట్లాడుతూ, ఓడ దాటే దాకా ఓడ మల్లన్న ఓడ దాటాక బోడ మల్లన్న అనే సామెత ఎప్పుడు పుట్టిందో అప్పటి నుంచి వాడ ఓడ బలిజలు ఉన్నారని, మొదట స్కూలుకు వెళ్లే సమయంలో బడిపంతులు ఓ అంటే ఓడ అని చదువుకున్నామని, గుర్తు చేశారు. మత్స్య శాఖ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు, కోశాధికారి గగ్గూరి రాజన్న, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గగ్గురి సత్తయ్య ఎర్రోళ్ల రాజేష్, బొల్లె శ్రీనివాస్, బోడెంకి కుమార్, గగ్గురి తిరుపతి, గగ్గురి రాజన్న, బద్ది మల్లేష్, చిక్కాల తిరుపతి, బోడెంకి కార్తికేయ, చిక్కాల సతన్న, చిక్కాల చంద్రయ్య, పానెం సతీష్, గగ్గురి సాయిరాం, బోడంకి అజయ్, బోడెంకి మాధవ్తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాలధారణ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...



**కుత్బుల్లాపూర్ మే 26 (మన వార్త ప్రతినిధి: అంతోని)**

గాజులరామారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ కుమారుడు కూన కృష్ణా గౌడ్ హనుమాన్ మాలధారణ చేసిన సందర్భంగా ఈరోజు గాజులరామారం లోని హనుమాన్ ఆలయంలో కూన కృష్ణా గౌడ్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ పూజ ని నిర్వహించి, హనుమాన్ మాల ధరించిన స్వాములకు, భక్తులకి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ కూన జై కుమార్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వాములకు అన్న ప్రసాదాన్ని అందించారు. అంజనీ పుత్రుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నారు.

## అంగరంగ వైభవంగాహనుమాన్ శోభాయాత్ర..



**జమ్మికుంట, మే 25( మన వార్త ప్రతినిధి):**

పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ మళాధరణ స్వాములు. హనువాన్ శోభాయాత్ర నిర్వహించారు. జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ మాలధారణ స్వాములు హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమంత పెద్ద జయంతి సందర్భంగా మండలం అర్ధమండలం హనుమాన్ మాల ధరించి నిష్ఠ నియమాలతో స్వామివారికి పూజిస్తారు స్వాములు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని రతంలో ఆసీనులై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు. శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ రామనామ స్మరణ చేసుకుంటూ డీజే పాటలు మేల తాళాల మధ్య స్వాములు నృత్యాలు చేసన్తూ భక్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గుండెకారి మధు, శంకర్, శ్రీనివాస్, హరీష్, శివ, వీరేశం, సురేష్, నరేశ్ తో పాటు హనుమాన్ మాలదరణ సాములు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు నాయకుల బహిష్కరణ, షోకాజ్ నోటీసు..

**జమ్మికుంట, మే 25( మన వార్త ప్రతినిధి):**

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డ వారిపై డీ సీసీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ చర్యలు తీసుకొని, వారిని పార్టీ నుండి బహిష్కరించి సమ్మిరెడ్డికి షోకాజ్ నోటీస్ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి లను పార్టీ నుండి బహిష్కరించడంతోపాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుమ్మటి సమ్మి రెడ్డి కి షోకాజ్ నోటీస్ అందించినట్లు డీ సీ సీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు పై ఉద్దేశపూర్వకంగా చేసిన విమర్శలు, కక్షపూరితంగా చేసిన అసందర్భ ఆరోపణలపై స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు మరియు అంతర్గతంగా చర్చించుకోవలసిన పార్టీ విషయాలను బహిరంగంగా పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి పై ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే వీరిలో కొంతమంది పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వలస వెళ్లడం తిరిగి రావడం బిజెపి, బి.ఆర్.ఎస్ పార్టీలకు మరియు ఆ పార్టీలకు చెందిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వంపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వారిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన షోకాజ్ నోటీసు అందజేస్తూ వారికి ఈ నోటీసు అందిన నాటి నుండి వారం రోజుల లోపల వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని తెలిపారు.

# రైతులను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే వివేక్

**–విదేశాల్లో సేద తీరుతున్నారా..?**
**–బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్**



**మంచిర్యాల జిల్లా, మే 25 (మన వార్త ప్రతినిధి):–**

చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ రైతులను గాలికి వదిలేసి, విదేశాల్లో సేద తీర్చుకుంటున్నారని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలోని బబ్బెరచిలక, దేవులవాడ, పారుపల్లి, అలగామ్, గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించడంలో జాప్యం జరుగుతుందని, మరల వర్షాలు పడితే రైతులు మరింత నష్టపోతారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెన్నూరు నియోజవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ తండ్రి ఆసుపత్రిలో క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పటికీ, ఆయన ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, సకాలంలో వడ్లు కొనుగోలు కేంద్రాల నుండి తరలించి, రైతులకు న్యాయం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నియోజకవర్గానికి వచ్చి, రైతులకు న్యాయం చేసేలా లేదని, కనీసం అధికారులైన మళ్లీ వర్షాలు పడకముందే, వడ్లను కొనుగోలు కేంద్రాల నుండి లారీలతో తరలించి, రైతులకు అన్యాయం జరగకుండా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనికి బిఆర్ఎస్ పార్టీ అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ వారి వెంట బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తెలిపారు. రైతులకు అండగా ఉంటూ, వారికి న్యాయం చేస్తూ, రైతులను కాపాడుకుందాం అని ప్రభుత్వ అధికారులను, మిల్లర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి మండల సింగిల్ విండో చైర్మన్ సాంబగౌడ్, మాజీ సర్పంచ్ గోనె సత్యనారాయణ రావు, మండల యువజన అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు ఆసంపల్లి సంపత్ కుమార్, నాయకులు సందీప్ రెడ్డి, డి మల్లయ్య, బాపు, అనిల్ రెడ్డి, శంకర్, మధుకర్, యోగానంద్, చకినారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్ట్



**–సుమారు 12 లక్షల రూపాయల సొత్తు స్వాధీనం**
**–రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్**

**మంచిర్యాల జిల్లా, మే 25 (మన వార్త ప్రతినిధి):–**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల పోలీస్ జోన్ పరిధిలో జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు పాల్పడుతున్న దొంగల ముఠాని అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు 12 లక్షల రూపాయల సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెషన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని నస్పూర్ మండలం ప్రశాంత్ నగర్ కి చెందిన పాగిడి కార్తీక్, మంచిర్యాల పట్టణం గాంధీనగర్ కు చెందిన తాటికొండ స్వామి చరణ్, బెల్లంపల్లి మండలం లక్ష్మీపురం కు చెందిన పుప్పాల రాహుల్, నస్పూర్ మండలం సుందరయ్య కాలనీకి చెందిన గన్నారం మధుకర్, బెల్లంపల్లి మండలం కోమటి చేను కు చెందిన కుర్సింగా ఈశ్వర్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి కి చెందిన మాడావి రాము, తిర్యాణి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన వెద్మ ప్రవీణ్ లు జల్సాలకు అలవాటు పడి, సులువుగా డబ్బులు సంపాదించడానికి దొంగతనాలు పాల్పడ్డారని తెలిపారు. నేరస్థులు పగటిపూట మోటార్స్ సైకిల్ పై తిరుగుతూ, తాళం వేసి ఉన్న ఇండ్లను గమనించి, రాత్రిపూట ఆ ఇండ్లలోకి వెళ్లి, తాళం పగలకొట్టి, దొంగతనం చేసే వారని అన్నారు. గత కొన్ని నెలలుగా జిల్లాలోని రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల, హాజీపూర్, సిసిసి పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. దొంగలించిన సొమ్మును మధుకర్ అనే నేరస్తుని ద్వారా అమ్మి, వచ్చిన డబ్బులను పంచుకొని, వాటితో జల్సాలు చేసేవారని వివరించారు. పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఈ ముఠాలోని కొంతమంది మంచిర్యాలలోని గాంధీనగర్ తాటికొండ స్వామిచరణ్ ఇంటి వద్ద ఉ న్నారనే సమాచారంతో పోలీసులు దొంగలను అదుపులోకి తీసుకున్నారుని తెలిపారు. పోలీస్ విచారణలో నేరస్తులు వారి నేరం అంగీకరించారన్నారు. మిగతా సభ్యులు మంచిర్యాల పట్టణంలో తమ వద్ద ఉన్న దొంగ సొమ్మును అమ్మడానికి ఆటో లో మంచిర్యాలకు వెళుతుండగా, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాతనపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా, పోలీసులను చూసి భయపడి, ఆటోను వెనక్కి తిప్పి, పారిపోతుండగా, పోలీసులకు అనుమానం వచ్చి, వారిని వెంబడించి, కుర్మపల్లి ఎక్స్ రోడ్ వద్ద వారిని అదుపులోకి తీసుకొని, విచారించగా నేరం అంగీకరించినట్లు వివరించారు. వీరి వద్ద నుండి 9,22,000 రూపాయల విలువగల బంగారు ఆభరణాలు, 60 వేల రూపాయల విలువగల వెండి ఆభరణాలు, 50 వేల రూపాయల విలువగల బైక్, 1,20,000 రూపాయల విలువగల ఎల్ఈడి టీవీ, హెూమ్ థియేటర్, 20,000 విలువగల గిటార్ మొత్తం 11,72,000 దొంగ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నేరస్తుల నేర వివరాలను సైతం వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, నేరస్తులను రిమాండ్ తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు



**మంచిర్యాల జిల్లా మందమర్రి, మే 25 (మన వార్త ప్రతినిధి):–**

రైతులు అధికృత లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విడి విత్తన సంచులను కొనుగోలు చేయవద్దని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. శనివారం మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకొని, ఆ రసీదును విత్తన సంచిని, పంట కోత కోసే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. విత్తన బస్తా మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, లాట్ నెంబర్, ఫోన్ నెంబర్, ఏరియా తదితర వివరాలు పొందుపరచబడి ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా విత్తన ప్యాకెట్ తయారి, చెల్లుబాటు తేదీలను చూసుకోవాలని, గ్రామాల్లో ఎవరైనా అనాధీకృత విత్తనాలు, విడి విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. విత్తనాలు కొన్న తర్వాత మొలక గట్టి శాతాన్ని పరీక్షించి, విత్తన సంచిపై పొదుపరిచిన వివరాలతో పోల్చి చూసుకోవాలని, ఏమైనా తేడా ఉన్నట్లయితే వ్యవసాయ అధికారులకు సమాచారం అందిస్తే, డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఫిరోజ్ రాయమల్లు, మహేందర్, ప్రసాద్, రమేష్, మల్లారెడ్డి, సురేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి

**మంచిర్యాల జిల్లా, మే 25 (మన వార్త ప్రతినిధి):–**



జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వి కాంతారావు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవాహానికి లోనై, తీవ్ర గాయాల పాలు అయ్యాడని, వెంటనే కాంతారావుకు మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాంతారావు నివాసానికి వెళ్లి, ఆయనను పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో మే 22న విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కాంతారావు కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలు కావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఉ న్నతాధికారులు స్పందించి రక్షణ విషయాలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకొని, కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయాలని, అదేవిధంగా ప్రమాదానికి గురైన కార్మికునికి మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గంధం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పాఠశాలల పనులు పూర్తి చేయాలి



**మంచిర్యాల జిల్లా మందమర్రి, మే 25 (మన వార్త ప్రతినిధి):-**
మందమర్రి మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు, సకాలంలో పూర్తి చేయాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన మండలంలోని గుడిపల్లి వెంకటాపుర్ ఎమ్మెల్యే కాలనీ, పొన్నారం, మామిడిగట్టు గ్రామపంచాయతీలను సందర్శించి, అక్కడి ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులను పర్యవేక్షించి, తొందరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా మామిడి గట్టు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు హెచ్ రవీందర్ కు మాతృవియోగం



**మంచిర్యాల జిల్లా మందమర్రి, మే 25 (మన వార్త ప్రతినిధి):-**
తెలంగాణ వికాస సమితి రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్, మందమర్రి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హెచ్ రవీందర్ తల్లి ఈశ్వరమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. పట్టణంలోని హెచ్ రవీందర్ నివాసంలో శనివారం మందమర్రి ప్రెస్ క్లబ్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రముఖులు ఆయనను పరామర్శించి, ఈశ్వరమ్మ భౌతిక కాయాన్ని శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈశ్వరమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఆత్మ ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, వారికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

# 'లవ్‌విరీ'తో వస్తున్న వైష్ణవి చైతన్య!



ఈమధ్య కాలంలో ఒక తెలుగమ్మాయికి మంచి పేరు వచ్చిందంటే ఆ అమ్మాయి ఒక్క వైష్ణవి చైతన్య అనే చెప్పాలి. 'అల వైకుంఠపురంలో' అల్లు అర్జున్‌కి చెల్లెలుగా నటించి 'వాళ్ళు నా చున్నీ ఎత్తుకెళ్లి పోయారురా' అంటూ అల్లు అర్జున్ తో అన్న ఆ సన్నివేశం అందరికీ గుర్తుంది.అదే వైష్ణవి చైతన్య గురించి అదే అల్లు అర్జున్ 'బేబీ' సినిమా విజయోత్సవ సభలో ఎంత గొప్పగా చెప్పారో కూడా అందరికీ తెలిసిన విషయమే.వైష్ణవి చైతన్య 'బేబీ' అనే సినిమాతో తెలుగు పరిశ్రమలో ఒక ప్రకంపనలు సృష్టించింది. ఎక్కడినుండో వచ్చి తెలుగురాని కథానాయికలు ఏలుతున్న ఈ సమయంలో అవకాశం ఇస్తే తెలుగు అమ్మాయి ఎంత చక్కటి ప్రతిభను కనబరుస్తుందో చేసి చూపించింది వైష్ణవి. 'బేబీ' సినిమాతో విమర్శకుల ప్రశంసలే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో యువతని కూడా ఇట్టే ఆకర్షించిన నటి వైష్ణవి చైతన్య. ఇప్పుడు 'లవ్ విరీ' సినిమాకి ప్రత్యేక ఆకర్షణ వైష్ణవి చైతన్య అని మాత్రమే చెప్పాలి అని అంటున్నారు.మే 25న విడుదలవబోతున్న 'లవ్ విరీ' సినిమాలో అందరి దృష్టి ఇప్పుడు వైష్ణవిపైనే ఉన్నాయని తెలుస్తోంది. 'బేబీ' సినిమాతో ఒక సంచలనం సృష్టించిన వైష్ణవి, 'లవ్ విరీ' లో ఎలాంటి పాత్ర చేస్తోంది, ఆమె ప్రతిభని తెలుగు ప్రేక్షకులకి మరోసారి చూపించే దిశగా ఆ పాత్ర ఉంటుందా అనే ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో కథానాయకురాలిగా నటించటంతో పాటు, ఒక పాట కూడా పాడింది. వైష్ణవి. లెజండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం సమకూరిస్తే, అయన సంగీత దర్శకత్వంలో వైష్ణవి పాట పాడటం ఇంకొక ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకి దర్శకుడు అరుణ్ భీమవరపు, ఛాయాగ్రహణం దేశంలో అత్యంత ప్రతిభావంతుడైన పీసీ శ్రీరామ్. ఇంతమంది పెద్ద పెద్ద సాంకేతిక నిపుణలతో పనిచేసే అవకాశం తన కెరీర్ ఆరంభంలోనే వైష్ణవికి రావటం నిజంగా ఆమె ప్రతిభకి తార్కాణం. ఆశిష్ రెడ్డి ఈ సినిమాలో కథానాయకుడు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# రాజస్థాన్‌లో 'టైసన్ నాయుడు' భారీ యాక్షన్ షెడ్యూల్..



టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఈ యంగ్ హీరో అల్లుడు శీను సినిమాతో ఇండస్ట్రీకి హీరోగా పరిచయం అయ్యాడు.ఆ సినిమాతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సాయి శ్రీనివాస్ ఆ తరువాత వరుస సినిమాలలో నటించి మెప్పించాడు.ఈ హీరో గత ఏడాది తెలుగు బ్లాక్ బస్టర్ మూవీ ఛత్రపతి మూవీ హిందీ రీమేక్ లో హీరోగా నటించారు.కానీ ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు.తాజాగా ఈ యంగ్ హీరో సాగర్ కె చంద్ర దర్శకత్వంలో 'టైసన్ నాయుడు'అనే మూవీలో నటిస్తున్నాడు.ఈ మూవీ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కుతుంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన టైటిల్ గ్లింప్స్ వీడియోకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఓ కీలక అప్డేట్‌ని ఇచ్చారు.ఈ సినిమాలో ఎంతో కీలకమైన 2 వారాల షెడ్యూల్‌ను రాజస్థాన్ లో ప్రారంభించినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. స్టన్ శివ పర్యవేక్షణలో రాజస్థాన్ లోని కోటలలో పది రాత్రులు సినిమాకు సంబంధించిన భారీ యాక్షన్ సీన్స్ ను షూట్ చేయనున్నారు. ఈ సీన్స్ సినిమాకే ఎంతో కీలకమని చిత్ర యూనిట్ ప్రకటించింది .ఈ భారీ యాక్షన్ షెడ్యూల్ లో కొంత టాకీ పార్ట్ కూడా పూర్తి చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# ఇసుక ట్రాక్టర్ ల అడ్డగింత..



**జమ్మికుంట, మే 25( మన వార్త ప్రతినిధి):**
అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. మానేరువాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గ్రామస్థులు శనివారం అడ్డుకున్నారు. ఇసుక అక్రమ రవాణా కట్టడానికి ప్రతినిత్యం పోలీసులనుగా పెట్టి ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు. అయిన అక్రమ ఇసుక రవాణా దారులు లెక్కచేయకుండా మానేరువాక నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు చెవిలో హెయిర్ ఫోన్స్ పెట్టుకొని పాటలు పెట్టు అధిక వేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్లను నడిపిస్తూ ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ లకు నంబర్ ప్లేట్లు గాని సైరైన పత్రాలు గాని లేకుండా ట్రాక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్యానికి కొన్ని ప్రమాదాలు సైతం సంభవించాయి. పోలీసు హెచ్చరికలు కేసులను బెకదారు చేస్తూ ఇసుక రవాణా నిత్యకృతంగా సాగుతోంది. పట్టణంలోని రోజు కొక రూటు లో ఉదయం ఐదు గంటలకు ఇసుక రవాణ కొనసాగుతుంది. ముందు ఒక ట్రాక్టర్ వెళ్తూ వెనకాల ట్రాక్టర్లకు సమాచారం అందిస్తూ రవాణ కొనసాగిస్తున్నారు.అదేవిదంగా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం మీదుగా అధిక వేగంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను గ్రామస్థులు శనివారం అడ్డుకున్నారు. అదికవేగంతో ఇసుక ట్రాక్టర్లు వెళ్లడంతో దుమ్ము ధూళి కేస్తుందని,ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని గ్రామస్థులు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను అడ్డుకోవాలని అధికారులను కోరారు.


# లంకె బిందేల పేరిట...లక్షలు దోచారు

**-అమాయక మహిళను అడ్డంగా ముంచిన కేటుగాళ్ళు**
**-మాయమాటలు నమ్మడంతో 30లక్షలు హాంఫట్**
**-అత్యాశకు పోయి అంతా పోగొట్టుకున్న మహిళ**
**-మోసపోయానని గ్రహించి ఠాణా మెట్లెక్కిన వైనం**
**-చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు కేటుగాళ్ళను పట్టుకుని రిమాండ్ కు తరలించిన వేములవాడ పోలీసులు**




**వేములవాడ మే 25 ( మన వార్త ప్రతినిధి )**
దొంగ బాబాలను, పూజారులను, జ్యోతిష్యులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించిన వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ అమ్మగారి ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని నమ్మబలికి అమాయక మహిళను మోసగించిన ముగ్గురు కేటుగాళ్ళను వేములవాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్కపల్లి(కోనాయపల్లి)గ్రామానికి చెందిన సింగారపు అంజవ్వ అనే మహిళ గత ఏడాదిన్నరగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ విషయాన్ని తన సమీప బంధువు ఎల్లయ్య దృష్టికి తీసుకువెళ్లింది. దీంతో ఎల్లయ్య వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరిలో మహిపాల్ అనే ఒక పూజారి ఉన్నాడని, అతని దగ్గరికి వెళ్లి నాటు వైద్యం(చెట్ల మందులతో కూడిన) చేయించుకుంటే నీకున్న రోగం నయమవుతుందని అంజవ్వను నమ్మబలికి మహిపాల్ దగ్గరికి తీసుకువెళ్లాడు. ఈ క్రమంలో వైద్యం కొరకు నిత్యం మహిపాల్ దగ్గరికి వెళ్తూ, వస్తున్న హన్మవ్వ తనకున్న అన్ని సమస్యలతో పాటు వ్యక్తిగత విషయాలను సైతం పంచుకుంది. ఇక ఇదే అదునుగా భావించిన మహిపాల్, అంజవ్వ జాతకం చూసి తన తల్లిగారి ఇల్లైన కోనాయపల్లిలో లంకె బిందెలు ఉన్నాయని, వాటిని తవ్వితీస్తే పెద్ద ఎత్తున బంగారం లభిస్తుందని, వాటిని తవ్వి తీసేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతాయని నమ్మబలికాడు. ఇది నిజమని నమ్మిన అంజవ్వ విడతల వారిగా మహిపాల్ కు డబ్బులు ఇవ్వడం ప్రారంభించింది. ఇలా సుమారు 20లక్షల రూపాయల వరకు మహిపాల్ కు అప్పజెప్పింది. ఇదే సమయంలో మహిపాల్, ఆంజవ్వల వ్యవహార శైలిని గమనించిన సుద్దాలకు చెందిన అబ్రహం అనే వ్యక్తి కొంతకాలం తర్వాత వీరువురిని సంప్రదించి లంకె బిందెల్లో నుండి తీసిన బంగారం కడిగేందుకు తాను సహకరిస్తానని చెప్పి వారితో జతకట్టాడు. అబ్రహం మాటల నమ్మిన అంజవ్వ 10లక్షల రూపాయల వరకు అప్పజెప్పింది. ఇలా మొత్తం 30లక్షల రూపాయలు ఇద్దరికి అప్పజెప్పింది. అయితే రోజులు గడుస్తున్నా మహిపాల్, అబ్రహం లు చెప్పిన విధంగా జరగకపోవడం, ఇచ్చిన డబ్బుల విషయంలో వారు ఇద్దరు స్పందించకపోవడంతో ఇక మోసపోయానని గ్రహించిన అంజవ్వ చేసేదేమీ లేక వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. అంజవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని, ఈ క్రమంలో మహిపాల్(A1)అబ్రహం(A2) ఎల్లయ్య(A3)లను చాకచక్యంగా పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. దొంగ బాబాలను, పూజారులను, జ్యోతిషులను నమ్మి మోసపోవద్దు: సీఐ వీర ప్రసాద్ అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని ఈ మధ్య కాలంలో కొంతమంది సాధారణ వ్యక్తులే సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో బాబాలు, పూజారులు, జ్యోతిష్యం చెబుతాం అనుకుంటూ వచ్చి ప్రజలను బురిడీ కొట్టించి అక్రమ మార్గంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. అలాంటి వారిని నమ్మి మోసపోవద్దు. మూఢ నమ్మకాలను విశ్వసించవద్దు. అసాంఘిక, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి వారి వల్ల మోసపోయిన వారు ఇంకా ఎవరైనా ఉంటే నిర్భయంగా వచ్చి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయవచ్చు.

# ఫైనల్స్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్..



ఐపీఎల్ 2024లో భాగంగా క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 36 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుచేసింది. మే 26వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో టైటిల్ కోసం పోటీపడనుంది. ఐపీఎల్ 2024 రెండో క్వాలిఫయర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 36 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 175 పరుగులు చేసింది. బదులుగా రాజస్థాన్ పవర్‌ప్లేలో ఒక వికెట్‌కి 51 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాత జట్టు తడబడింది. దీంతో రాజస్థాన్ జట్టు 20 ఓవర్లలో 139 పరుగులు మాత్రమే చేయగలిగింది. హైదరాబాద్ తరపున షాబాజ్ అహ్మద్ 3 వికెట్లు, అభిషేక్ శర్మ రెండు వికెట్లు తీశాడు. ఇప్పుడు ఈ మైదానంలో మే 26న కోల్‌కతా, హైదరాబాద్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు శుభారంభం దక్కలేదు. అభిషేక్ శర్మ రూపంలో తొలి ఓవర్ లోనే జట్టు తొలి వికెట్ పడింది. 5 బంతుల్లో 12 పరుగులు చేసి అభిషేక్ ఔటయ్యాడు. దీని తర్వాత జట్టు కోలుకుంది. కానీ 5వ ఓవర్లో బాగా బ్యాటింగ్ చేస్తున్న రాహుల్ త్రిపాఠి కూడా ఔటయ్యాడు. త్రిపాఠి 15 బంతుల్లో 37 పరుగులు చేశాడు. అతని తర్వాత ఐడెన్ మార్క్రామ్ వచ్చిన వెంటనే అవుటయ్యాడు. దీంతో జట్టులో కష్టాలు మొదలయ్యాయి. ట్రావిస్ హెడ్ 34, నితీష్ రెడ్డి 5, అబ్దుల్ సమద్ డకౌట్‌గా వెనుదిరిగారు. తర్వాత హెన్రిచ్ క్లాసెన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. అతను 34 బంతుల్లో 50 పరుగులు చేశాడు. 18వ ఓవర్ వరకు క్లాసెన్ జట్టును అదుపులో ఉంచాడు. జట్టు దాదాపు 200 పరుగులు చేస్తుందని అనిపించింది. కానీ మిగిలిన బ్యాట్స్‌మెన్ పెద్దగా సహకరించలేకపోయారు. దీంతో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 175 పరుగులు చేసింది. రాయల్స్ తరపున ట్రెంట్ బౌల్ట్ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అవేష్ ఖాన్ 4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు, సందీప్ శర్మ 4 ఓవర్లలో 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, యుజువేంద్ర చాహల్‌లకు ఒక్క వికెట్ కూడా దక్కలేదు. అనంతరం లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్‌కు యశస్వి జైస్వాల్ శుభారంభం అందించాడు. అతను 21 బంతుల్లో 42 పరుగులు చేశాడు. అయితే మరొక ఎండ్‌లోని బ్యాట్స్‌మెన్ ఒక్కొక్కరుగా ఔట్ అయ్యారు. టామ్ కాడ్మోర్, సంజు శాంసన్, రియాన్ పరాగ్, రవిచంద్రన్ అశ్విన్, షిమ్రాన్ హెట్మెయర్, రోవ్‌మన్ పావెల్ ఫ్లాప్ షో చూపించారు. అయితే రాయల్స్ తరపున ధ్రువ్ జురెల్ చివరి క్షణం వరకు పోరాడాడు. 26 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. అయినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయాడు. దీంతో రాజస్థాన్‌కు 36 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు.